# దస్తూరీ తిలకం

భమిడిపాటి రామగోపాలం

రేపట్నుంచే నారాయణరావుగారు విద్యాశాఖ మంత్రిగా వుంటారని ప్రకటన వొచ్చినా, ఇవాళ అతను అటవీశాఖమంత్రేకదా అని, అనుకున్న ప్రకారం జరుపుకున్న మా అటవీ శాఖోద్యోగుల సమావేశానికి వారిని ముఖ్య అతిథిగా పిల్చాం. వారు మా సమావేశానికి ముఖ్యఅతిథిగా రావడానికి దయతో అంగీకరించడమేకాక, మా అటవీశాఖోద్యోగుల సమస్యలను వాయిదాలమీద పరిష్కరించే ఏర్పాట్లు చేయడానికి కూడా వాగ్దానం చేశారు. ఆ సమస్యల్లో నాదొకటి.

గౌరవనీయులైన నారాయణరావుగారితో నా మొట్టమొదటి పరిచయం 1949 లో. అబ్బా, పాతికేళ్ళయిపోయిందా అనిపిస్తుంది, తలుచుకుంటేను. కాలేజీలో బి. ఎస్సీ ఆఖరేడాది చదివేవాడతను. నేను ఇంటర్మీడియెట్లో వుండేవాణ్ణి.

1949 లో ఏంటయిందంటే, నేను రాసిన కథొకటి భారతిలో అచ్చుపడ్డాది. అతను స్టూడెంట్సు యూనియన్ సెక్రటరీగా వుండేవాడు. నా కథ అచ్చుపడ్డ 'భారతి' బజార్లో కొచ్చిన నాటి సాయంకాలం నేను కాలేజీనించి లైబ్రేరి బాబూరావుకోసం గేటుదగ్గిర ఆగేను. నారాయణరావు సైకిల్ తొక్కుకుంటూ వొచ్చేడు. అతను నాకోసం వొచ్చుంటాడని నేను అనుకోనేలేదు. నన్ను చూడగానే ఠక్కుమని సైకిల్ దిగి, స్టాండేసి నన్నమాంతం కౌగలించుకుని, "కంగ్రాచులేషన్స్ బ్రదర్, నీ కథ భారతిలో పడ్డాదిగా" అన్నాడు. "నువ్వు మహారచైతవై పోతావనడానికి సందేహంలేదు" అన్నాడు.

సాక్షాత్తూ కాలేజీ స్టూడెంట్సు యూనియన్ సెక్రటరీ స్వయంగా వొచ్చేసి అలా అంటూవుంటే నాకేం తోచక అలాగుండిపోయేను. "నువ్వు గొప్ప రచైతవవాలి. జాతిని నూతనోత్సాహంతో నింపాలి. నవచైతన్యాన్ని తొణికిసలాడించాలి. అజ్ఞానాంధకారంలో నిద్రాణమై వున్న మన ప్రజానీకాన్ని మేల్కొలపాలి" అంటూ మరోమాటు కౌగలించుకొని, రెం చేతులూ పట్టుకుని వూపేసి వెళిపోయేడు.

కావేళ గొప్ప గర్వం కలిగింది. నారాయ రావంటే సామాన్యమానవుడు కాదు. మం అయ్యేడు కాబట్టి ఇప్పుడెలాగా కాదనుకో . అప్పటికే కాదు - ఎందుకంటే అతను మా పవర్ఫుల్ స్టూడెంటు లీడరు. అతను గాని ముందు నుంచుంటే చాలు; ఎంత చిన్న కార ం మీదనైనా సరే వొక స్ట్రయిక్ సుళువుగ చేసిపారేసేవాళ్ళం. నేను రచైతనై పో జాతిని మేల్కొలపడం మాటెలా వు అతను మహానాయకుడై వుద్యమాలు నడి వుద్యోగాలిప్పించగలడని మా కప్పటికే అం నాగా తెలిసిపోయింది.

తను నాకథ చదివేడో లేదో నాకు తెలీ . ఆ రోజుల్లో భారతిలో కథ పడితే గొ . చూసేనన్నాడు కదా. అంతే. రాజాదర దొరికిన మధ్యయుగం కవిలాగైపో ను.

* * *

తరవాత అతనూ నేనూ ఛాలా రోజులకి గా కలవలేకపోయాం. ఒక పల్లెటూళ్ళో నే ఫారెస్టు డిపార్ట్మెంట్లో చిన్న వుద్యోగం చే సుంటూ వున్నాను. అప్పుడోటీ అప్పుడో కథో కాకరకాయో రాస్తూ పత్రికలకి పం తూ వుండడం అందులో సగానికి సగం అ పడుతూవుండడం జరుగుతోంది. అలాంటి పై లో నారాయణరావు ఎన్నికల ప్రచారం కో నేనుంటున్న వూరికి వొచ్చాడన్నమాట. ఆ ళ్ళో అప్పుడప్పుడు వార్తాపత్రిక చదివే అ టున్న ఒకానొక రాఘవయ్యగారు నన్ను ఊ కే కూచోనివ్వకుండా ఊరికేదో ఉపకారం చై న్నాడు. ఫలానా ఎమ్మెల్యేగారు మనూరొ స్తున్నారు; మనూరి తరపున ఆయనకొక స న్మానపత్రం సమర్పిద్దాం. అది మీరు రాసి పె లన్నారు. నా కలాంటివి రాయడం అలవా దు మొర్రో అంటున్నా సరే, వాళ్ళూరుకో లే . మునసబూ, కరణం, పకూ్కారు హెడ్మేష్టారు అందరూ కలిసి నన్ను మొహమాట పెట్టేసి నాచేత ఆ సన్మానపత్రం రాయిరించేశారు. అచ్చు వెయ్యడానికి టైమ్లేదు: దగ్గిరగా ప్రెస్సేదీ అందుబాట్లో లేదు. అంచేత నాచేత్తో రాసిందే ఆయనకి సమర్పించేరు.

* * *

"మీ కీయన తెలుసుటకదండీ" అని ఇవాళ అడిగినట్లు ఆవేళా మీటింగై పోగానే యెవరో అడిగారు నారాయణరావుగారిని.

"అయ్యో. నాకెందుకు తెలీదు. ఆయన మా క్లాస్మేటు; పైగా రచైత" అని ఇవాళన్నట్టుగానే ఆవేళ కూడా నారాయణరావుగారన్నారు.

"మరి మీలాంటి పెద్దలు వుండీకూడా ఆయనకీ అడివి డిపార్ట్మెంట్లో వుద్యోగం ఖర్మేంటండీ. చక్కగా లిటరేచరు ఎమ్మే చదివి క్లాస్లో పాసయ్యారు కదా; లెక్చరర్గా ట్రాన్స్ఫర్ చేయించరాదుటండీ; మీ పేరు చెప్పుకుంటాడు పాపం" అని ఎవరో నారాయణరావుగార్ని నిలేశారు.

"అరే! నువ్వు ఎమ్మే లిట్రేచరా. చెప్పావు కాదే" అని నాకు మళ్ళీ వేరే షేకాండిస్తూ "అలాంటప్పుడు నువ్వు అప్లికేషన్ పెట్టాలి బ్రదర్" అన్నారు నారాయణరావుగారు.

పల్లెటూళ్లో ఆనాడు ఆయన మెళ్లో వేసిన సంపెంగ పూలదండ మీటింగై పోగానే నా మెళ్లో వేసేసేరు. ఈనాడు వారన్నమాట నాకొక పూలదండ కాదా!

* * *

అలా కట్టేను, హైద్రాబాదుకి ప్రయాణం. అప్లికేషనుమీద మా ఆఫీసర్ల సంతకాలు, కొందొకచో ఇతడు విద్యావినయ సంపన్నుడని సిఫార్సు ఎండార్సు చేయించుకుని—

అప్లికేషన్ని ఆఫీసులదారి పట్టించుకుని నేను తిన్నగా మంత్రిగారి బంగళాదారి పట్టాను. నేను వెళ్ళేసరికి మంత్రిగారు ఆఫీసురూంలో కూచొని ఎవరితోనో టెలిఫోన్లో మాట్లాడుతున్నారు. నమస్కారం చెయ్యగానే ఖాళీగా వున్న చేత్తో స్వీకరించి, ఆ చేత్తోటే కుర్చీ చూపించి, కళ్లతో నన్ను సాలోచనగా పరీక్షించారు. బహుశా నే నెవరో గుర్తుతెచ్చుకుందికి ప్రయత్నిస్తున్నారులే, అదీ వొకందుకు మంచిదే నని వూరుకున్నాను.

నాలాగే ఇంకో ఆయన మంత్రిగారి దర్శనానికి నాకన్నా ముందుగానే వొచ్చున్నారు.



వారి ప్రక్కనే నేను.

టెలిఫోన్ సంభాషణ అలా సాగుతూనే వుంది; మామధ్య ఈలోగా కొంత అవగాహన జరిగిపోయింది. యాచకుడికి యాచకుడు శత్రు వని అన్నారు-కాని మేం చిరునవ్వుల్తో పలక రించుకుని పరిచయాలు చేసేసుకున్నాం.

ఇంతలో నారాయణరావుగారు ఫోన్ పెట్టేసి నవ్వుతూ "ఆఁ; ఇప్పుడెక్కడా?" అన్నారు.

నేను తెల్లబోయాను. ''అదే, విశాపట్నం లోనే'' అన్నాను.

"అదేంటండోయ్; మీ క్లాస్మేట్ట, ఈయన!" అని మూడో ఆయన అందుకున్నాడు.

"మరే!" అని నారాయణరావుగారు చిరు నవ్వుతో అంగీకరించారు.

హఠాత్తుగా నారాయణరావుగారు, నాపక్క నున్నాయనతో, ''అన్నట్టు జ్ఞాపకం వచ్చిం దండీ'' అన్నాడు.

ఏం జ్ఞాపకం వచ్చిందోనని ఆశగాచూసేం, మేం యిద్దరం.

ఆయన పని ఆయనదీ. నాపని నాదీనూ. పెద్దవారికి ఏది జ్ఞాపకం వచ్చినా కటాక్షమే కద.

''మీ ప్రాబ్లమ్ ఈయనద్వారా తీరిపోతుం దండి.'' అని నారాయణరావుగారు నా పక్కా యనకి చెప్పారు. ''ఈయనగాని తల్చుకుంటే, ఇంక ఢోకా వుండదు. ఎంత బాగా రాస్తారను కున్నారు; సింప్లీ సుపర్బ్. అందులోను, సరైన మాటలు వాడడం సంగతి అలావుంచి. ఆయన దస్తూరీ అద్భుతం అనుకోండి!''

ఏంరాయాలో; అని ఆలోచించుకుంటు న్నాను. ఈమధ్య ఉపన్యాసాలు, ప్లేబ్యాక్ వ్యాసాలు చాలామంది రాయించుకుంటున్నారు. దేన్ని గురించి రాయాలో. తిక్కన కవితా రీతులా, స్వాతంత్ర్యానంతరం తెలుగు నవల లకు నవలామణులందించిన అభ్యున్నతా, అన్నమాచార్య కృతులలో దేశిపదజాలం వివ రణా, గురజాడ ముత్యాల మిలమిలలా; ఏది, దేన్నిగురించి రాయమంటారు? లిటరేచరు ఎమ్మేకోసం బండెడు పుస్తకాలు చదివి, కాచి వడపోసి వ్యాసావళుల మాలలు కట్టాను. అదంతా పనికొచ్చి, నన్ను విద్యామంత్రిగారు సక్రమంగా పరీక్షించి నన్నెక్కడో అధ్యాపకు డుగా పారేస్తారు; ఈ అటవీశాఖోద్యోగపర్వం పరిసమాప్తి చెందబోతున్నది— అనుకుంటూ మహదానంధం పొందాను.

''అంతెందుకు? 1962 ఎలక్షన్స్ టయిమ ప్పుడు; ఈయన నాకు రాసిచ్చింది ఇంకా నా దగ్గర భద్రంగా దాచి వుంచుకొన్నానంటే, ఈయన ఎంత గొప్ప రచయితో మీకు చెప్ప క్కర్లేదు.మాటల పొందికతోబాటు దస్తూరీ!!'' అని మళ్ళా నారాయణరావుగారన్నారు.

నేను నీరయిపోయాను. ★

